



**సాయంకాలం** ఆరుగంట లయింది. ప్రాచ్య దేశాల విశేషాలు పాశ్చాత్యుల కందించుటకు కాబోలు ఆదిత్యుడు కనుమరుగౌతున్నాడు. ఉషః కాలం నుండి వివిధ కార్యకలాపాలకు హాజరైన జనం తమ తమ గూళ్ళకు చేరుకుంటున్నారు. వెన్నెల రాజ హిరణ్యవర్ణంతో తొంగి చూస్తున్నాడు. ఆకాశంలో తారకలు నవ్వసాగాయి.

శాంతిదూత నెహ్రూ ఆబిడ్స్ సెంటరులో నిలబడి సంధ్యా కిరణాలతోపాటు కపోత సందేశాన్ని విశ్వబ్ద తరంగాల ద్వారా మానవాళికి అందజేస్తున్నాడు. 'అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్. అషహదు అన్లాయి లాహ ఇల్లల్లాహ్' అంటూ మసీదు నుండి మగరిబ్ నమాజుకు పిలుపు వస్తోంది. పక్కనే ఆంజనేయస్వామి గుడిలోంచి—

'అంజనా నందనం వీరం
జానకీ శోకనాశనం
కపీశ మక్షహన్తారం
వన్దే లంకా భయంకరం.'

అనే హనుమన్నుతి వినిపిస్తోంది. పూజారి రామాచారి స్వామికి హారతి ఇచ్చాడు. గంటలు మోగాయి. భక్తులు తన్మయత్వంతో మంత్రపుష్పం పఠిస్తున్నారు.

అంతా రామాచారిని హనుమంతుని ప్రతిరూపంగా చెప్పుకుంటారు.

'అమావస్య బహ్మ అమావస్య' అన్నట్లు ఆయన అనుష్ఠానం భగవత్సేవకు నోచుకుంది. రామనామం ఆయన ప్రాణం. హనుమంతుడు ఆయనకు తోడు

రామాచారికి, హనుమంతునికి చాలా పోలిక లున్నాయి. తారకమంత్రం ఆయన జపం. జ్ఞానినా మగ్రగణ్యం అని ఆయనకు తెలియని ధర్మాలు లేవు. ఇకపోతే బ్రహ్మచర్యం సంగతి. దాదాపు పాతికేళ్ళ నాటి సంగతి. పెళ్ళయిన రెండేళ్ళకే భార్య మగబిడ్డను కని పురిటి జబ్బుతో పోయింది. డాక్టరు కూడా ఏమీ చెయ్యలేక పోయారు. రామాచారి ఒక ధర్మాన్ని అనుసరించాడు.

ఉస్మానియా ఆసుపత్రిలో ఇరవై ఏళ్ళనాడు ఒక విచిత్ర సంఘటన జరిగింది. ఒక మధ్యవయస్కురాలికి సిజేరియన్ ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. కాని బిడ్డ దక్కలేదు. భర్త తల్లడిల్లి పోతున్నాడు. లేక లేక కలిగిన నలుసు దక్కలేదు. భార్యకు స్పృహ వచ్చి ఈ విషయం తెలిస్తే! మరుక్షణం తనుకూడా దక్కదు. ఒక వైపు కడుపుకోత. మరోవైపు భార్య దక్కదన్న క్షోభ. ఆమె కిక సంతాన యోగ్యత లేదని డాక్టర్లు నిర్ధారించారు. గర్భసంచి తెచ్చి తీస్నది. డాక్టరు కాళ్ళు చుట్టుకుని ఏడుస్తున్నాడతను. అతి న్నెలా పోదార్చాలో తెలీటం లేదా డాక్టరుకు. భార్యకు స్పృహ వస్తే బిడ్డ మరణవార్త విని తట్టుకోలేదు.

రామాచారికి బిడ్డను పోషించటం సమస్య కాదు. చిన్నతనంలో తండ్రి చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. "హనుమంతుడు కారణ రహితంగా జనకోటికి సాయం చేస్తాడు. అందుకే జ్ఞానినా మగ్రగణ్యం అని పూజించబడి చిరంజీవి అయినాడు."

బిడ్డపై ఏమకారం వదులుకోలేదు. కాని తను నిత్యం గుడిలో చెబుతూ ఉంటాడు—ఏదీ నీది కాదు. పరోపకారార్థ మిదం శరీరం...

బిడ్డ ఏడుస్తున్నాడు. ఎత్తుకొని 'ఆమె పక్కలో పడుకోబెట్టాడు. బిడ్డ ఏడుపు మానాడు. మెల్లగా ఆసుపత్రి ఆవరణ దాటాడు. అంతా గుడ్లప్పగించి తన వైపే చూస్తుండి పోయారు. ఎవరి నోటా మాట్లాడం లేదు.

రామాచారి తిరిగి వివాహం చేసుకోలేదు. వారసత్వంగా వచ్చిన పూజారి వృత్తి స్వీకరించాడు. ధర్మంపు తనకు 'నా అన్న వాళ్ళెవరూ లేకున్నా, అందరు తన వాళ్ళే అనుకుంటాడు. రాముడు విశ్వవ్యాపకుడు కాబట్టి అందరిలోను రామతత్వాన్నే చూస్తాడు.

తొమ్మిది గంటలయింది. రామాచారి గుడి తలుపులు మూసాడు. వాకిట్లో బిచ్చగాళ్ళ చేతులు చాచి నిలుచున్నారు. వాళ్ళందరికీ తలా ఒక

కొబ్బరి చిప్ప, ఒక అరటిపండు ఇచ్చాడు. వాటి గాజు కళ్ళు వెలుగులో నిండిపోయినాయి.

రోడ్డుమీద జనసంచారం తగ్గుముఖం పట్టింది. షాపులు మూసేస్తున్నారు. చంద్రుడు నిండుగా నవ్వుతున్నాడు. డ్యూటీ కానిస్టేబుల్ బాగా అలిసిపోయి ఇంటిదారి పట్టాడు.

రామాచారి నడుస్తున్నాడు. బి. పి. ఓ. స్టాఫ్ డ్యూటీలు మారుతున్నారు. గద్వాల సెంటరు బాగా పలచబడింది. ఎడమవైపు సందులోకి తిరిగాడు వెల్డింగ్ పనులు ముమ్మరంగ జరుగుతున్నాయి. వృద్ధాప్యం పైబడ్డ పాత మోటారు ఇంజనులు మెకానిక్కుల దెబ్బలకు వొండ్ర పెడుతున్నాయి. అడుగులు పడుతున్నాయ్.

'యా అల్లా!' అన్న కేకలతో ఉలిక్కి పడ్డాడు రామాచారి. వెనుదిరిగే సరికి పాతికేళ్ళ యువకుడు రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్నాడు.

రామాచారి కేమీ పాలు పోలేదు. నలుగురూ చేరారు. "అరె రహీమ్, క్యా హై అరే?" అంటున్నారెవరో! సమాధానం లేదు. "దుష్మన్ నే మారా. హమ్ భీ దేఖేంగే. చలో అస్పతాల్. ఏ హిందూ ముసల్మానోంకా ఝగడా నహీ రుకేగా. అసలేమైంది! అయ్యో పాపం. ప్రాణాని కేమీ ముప్పు లేదు కదా భగవంతుడా! ఈ గొడవలు తగ్గే రోజు రాదా?" భిన్న రకాల మనుష్యులు. వివిధ అభిప్రాయాలు.

అందరితోపాటు తనుకూడా ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళాడు రామాచారి. అందరి కళ్ళు రహీమ్ పైనే! తల్లి ఏకరువు పెట్టి ఏడుస్తోంది. "యా అల్లా! ఎన్నో సార్లు చెప్పాను వీడికి ఆ గూండాల దోస్తీ వదలరా! అని. మజీద్‌కు పోయి నమాజు చేసుకోవచ్చు కదా! అదీ చేయడు. సదా వాటితోనే సావాసం. ఎప్పుడు ఏం ముంచుకు వస్తుందో అని భయం." తండ్రి వాపోతున్నాడు.

ఎక్స్‌రే రిపోర్టు వచ్చింది. అంతా డాక్టరు వైపు ఆదుర్దాగా చూస్తున్నారు. "మరేం ఫరవాలేదు. ఆరు కత్తిపోట్లు తగిలాయి. లోపలి భాగాలకు గాయం తగ్గలేదు. రక్తం బాగా పోయింది. బ్లడ్ బాంకులో 'ఓ' గ్రూపు నిల్వలేదు. మీలో ఎవరైనా దానం చేస్తే ప్రమాదం తప్పుతుంది" అన్నాడు.

రక్తం ఇవ్వటానికి అందరూ ముందుకు వచ్చారు కాని, ఏం లాభం? ఏ ఒక్కరి గ్రూపు సరికి రాలేదు. రామాచారి చెయ్యి అందించాడు. సరిపోయింది.

తెల్లవారుజాము మూడు గంటలయింది. ఎవ్వరి కంటికీ విశ్రాంతి లేదు. అందరి చూపు రహీమ్ మీదనే.

కలువల్లాంటి రహీమ్ కళ్ళు మెల్లమెల్లగా విచ్చుకున్నాయి. బెడ్ చుట్టూ జనం. డాక్టరు చెమట తుడుచుకున్నాడు. తల్లి కళ్ళు తుడుచుకుంది. తండ్రి అల్లాని 'దువా' అడుగుతున్నాడు. అందరి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది.

రహీమ్ దృష్టి దూరంగ నిలుచున్న రామాచారి మీద పడింది. అరె! అసలేమైంది! ఇతను ఇక్కడున్నాడు? బోధ పడింది. తను చేద్దామనుకున్న పని తనకే అయింది.

రెండు రోజుల క్రితం అఫ్జల్‌గంజులో ఇద్దరు ఆటో డ్రైవర్లు కీచులాడుకున్నారు. కీచులాట తన్నులాటగా మారింది, నలుగురూ చేరి తప్పించారు. కాని కథ అంతటితో సమసి పోలేదు. సమసిపోతే కొందరు అధికారులకు మరికొందరు అనధికారులకు ఏమీ తోచదు. అందుకని ఆ తగాదాకు విపరీతార్థాలు తీశారు. రకరకాల రంగులు పులిమారు. చేతి కందిన పేడా, బురద విసిరారు.

మొత్తంమీద అది హిందూ ముస్లిమ్ కొట్లాటగా మారింది. యువక రక్తం గూండాయిజానికి ఉపయోగ పడింది. వయసుమళ్ళిన అనుభవజ్ఞుల సలహాలు చేతకానితనంగా మారాయి. జనంలో భయం ఆవహించింది.

రహీమ్ మనస్సు కల్లోలిత మైంది. హిందూత్వం పట్ల ద్వేషం రెచ్చిపోసాగింది. కనీసం ఒక్కర్ని హత మార్చాలి. ఏక్ ముసల్మాన్. ఏక్ హిందూ! అని దాదా సెలవిచ్చాడు. అది అమలు పరచాలనుకున్నాడు. గద్వాల సెంటరులో కాపు వేశాడు. రామాచారి కంటికి తగిలాడు. అనుసరించాడు. కత్తి తీశాడు. అంతే! ఆ తరవాత తనకేమీ తెలియదు.

రహీమ్ పెదాలు వణుకుతున్నాయి. మెల్లగా 'బాబా!' అన్నాడు. తండ్రి పక్కనే కూర్చుని కొడుకు తల నిమిరాడు.

ఇంతవరకు ఆవేదనలో తన కుమారుని ప్రాణ




"కర్కశంగా, గరుకుగాఉండే
పళ్లపొడులు మీ పళ్లకు,
చిగుళ్లకు
హానికలిగించవచ్చు..."


TP.G.30 TL


# కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి, పళ్ళను కాపాడుకోండి.

కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన మెరుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.






రాతను పక్షించుకోలేరు. ఆయనే రక్తం ఇవ్వక పోతే! తన బిడ్డ దక్కేవాడేనా? ఆయన ఋణం ఎలా తీర్చుకోవాలి. ఆయన దానానికి విలువ లేదు. ఉన్నా తీర్చుకోలేడు. 'అల్లాయే ఈ రూపంలో వచ్చాడు. కృతజ్ఞతానందాల సమ్మేళనంతో అతని కళ్ళు వెలిగిపోతున్నయ్. అడుగులో అడుగు వేసు కుంటూ చేతులు జోడించి రామాచారి కేసి నడిచాడు

"నా బిడ్డను కాపాడావు స్వామీ!" అందా మనుకున్నాడు. పెదాలు వణుకుతున్నయ్. కాని మాట పెగల్లేదు.

రామాచారి తృప్తిగ నిట్టూర్చాడు. తెల్లవార వచ్చింది. హాస్పిటలు ఆవరణ దాటాడు.

రహీమ్ తండ్రి రామాచారిని అనుసరించాడు. ఆనందంతో ఉక్కిరి బిక్కిరవుతున్నాడు. ఏదో చెప్పాలని తపన. కాని నోట రావటం లేదు. కొంత దూరం నడిచాడు. "యా అల్లా! అయనకు యదార్థం తెలియజేయాలి! కాని ఎలా? ఇలా తర్కించుకునే లోపలే రామాచారి కనుమరుగయ్యాడు. కాస్సేపు నిలుచుని, నిట్టూర్చి వెనుదిరిగి హాస్పిటల్ దారి పట్టాడు.

తెల్లవారింది. వెలుగు రేఖలు నలు వైపుల విచ్చుకున్నాయి. హాస్పిటలు ఆవరణలో లానుమీద మంచు బిందువులు ముత్యాల్లాగా పరుచుకుని మెరుస్తున్నాయి.

రహీమ్ మెల్లగా—"బాబా!" అన్నాడు.

"క్యా బేటా!" ఆప్యాయతగా జవాబిచ్చాడు తండ్రి.

"ఆ పూజారి ఇక్కడ కెందుకు వచ్చాడు?"

"ఆయన మన పాలిటి అల్లా, బేటా!"

"క్యా?"

"నీ బిడ్డను కాపాడుకోటానికి వచ్చాడు, బేటా!"

"ఏమిటి బాబా నువ్వనేది?"

"నిజం, బేటా! ఒక్కగా లేక లేక కలిగిన బిడ్డను దేవుడు తీసుకుపోతే ... మీ అమ్మను కాపాడ్డం కోసం ... ఆయన తన బిడ్డను దానం చేశాడు" అని పాతికేళ్ళ నాటి విషయం వివరించాడు.

"ఈ రోజు నిన్ను కాపాడి మాకు దూరం కాకుండ చేసింది కూడ ఆయనే. మాలో ఎవరి రక్తం కూడ నీకు సరిపడలేదు... అల్లాయే ఆయన్ను పంపాడు... నిజంగా ఆయన పైగంబర్!"

భార్య వింతగా చూస్తూ అంది: "మరి ఇన్నాళ్ళు నా కెందుకు చెప్పలేదు?"

"నిజం తెలుసుకుని నువ్వు చేసేది మాత్రం ఏముంది? రహస్యం బయట పెడితే నువు దక్కవని భయపడ్డాను ... రహీమ్‌ను మన బిడ్డగనే పెంచాను కాని, నిజంలో 'హిందూ' బిడ్డ. అందుకే వీడికో హిందూ పట్ల వైరం పెరిగింది."

"మనం ఏ నాడు కూడ హిందూ అని ద్వేషించ లేదే?" భార్య అందుకుంది.

'ఆ మాటకు వస్తే ఎవరు 'హిందూ' కాదు? హిందూ దేశపు ప్రతి పౌరుడు హిందువే! ఆంధ్ర ప్రాంతంలో నివసించే ప్రతి వాడు ఆంధ్రుడే!"

'మరి ఈ గొడవకు కారణం?"

"యువకుల్లో సరియైన అవగాహన లేక! రాజకీయ కలుషిత వాతావరణం కొంతవరకు కారణం. తను ఉంటున్న గూటికే నిప్పు పెట్టి, ఫైర్ స్టేషన్‌కు ఫోను చేసే బాపతు వాళ్ళ మంది ఈ నాడు రాజకీయ నాయకులుగా చెలామణి అవుతున్నారు. వాళ్ళకి సమస్యలు కావాలి ... సమస్యలుంటేనే వాళ్ళ పని. సమస్యలు లేని నాడు క్రొత్త సమస్యలు సృష్టించి తీర్చినట్లుగా నాటక మాడతారు. వీరికి తోడు పేరుమోసిన సంఘాలు, అధికారం స్వార్థం. ఫలితంగా యువశక్తి పొంగి పడిపడి పాలైపోతుంది. ఎందరో అమాయకులు బలై పోతున్నారు... రాత్రి కలా ఆ దైవం అడ్డుకోనక పోతే మన రహీమ్ దక్కేవాడు కాదు."

ఇదంతా వింటూంటే రహీమ్‌కు వెర్రెక్కినట్లంది. తల తిరిగిపోతుంది. రాత్రి తను చంపటానికి ప్రయత్నించిన వ్యక్తి ... పూజారి ... తన తండ్రా? తను హిందూ బిడ్డా? మహమ్మదీయుడనా! తన మతం ఏది? ఏది తన ధర్మం? తన మిత్రులంతా హిందూ ద్వేషులే! అలాంటి కొందరికి తను నాయకుడుగ కూడ చెలామణి అవుతున్నాడు... తను వింటున్న దంతా నిజమేనా? ఎంత భయంకరమైన సత్యం!"

రహీమ్ కళ్ళ వెంట నీళ్ళు కారుతున్నాయి.

"ఏం, బేటా, ఏడుస్తున్నావా?" అంది తల్లి.

"లేదమ్మా! నా పాపాన్ని కడిగేసుకుంటున్నాను... బాబా! నువ్వు నా కన్నిసార్లు చెప్పినా వినిపించుకో లేదు. నే నెంత ద్రోహినమ్మా! మతం పేరుతో జరిగే అల్లరులకు దోహదం చేశాను... నా కేది గమ్యం?"

'శాంతి అందరి గమ్యం, బేటా! ఆ శాంతిని పొందటానికే ముసల్మానులు నమాజ్, హిందువులు పూజ చేస్తారు."

"మరి మన్నేం చేయమంటారు?"

"ఏ కష్టం, బేటా! పుట్టుకతో మనం కూడా ఏ మతానికి చెందరు. సాంస్కృతిక, భౌగోళిక, సామాజిక స్థితి గతుల ననుసరించి మతాలు వచ్చాయి. భాషల మార్పు తప్పితే ఏ మతమైనా అర్థం, భావం, గమ్యం ఒక్కటే! !"

డాక్టరు రావటంతో వారి సంభాషణకు అంతరాయం కలిగింది. ఇంజక్షన్ ఇచ్చి, "ఇక భయ పడవలసిన అవసరం లేదు! గండం తప్పింది!" అన్నారు

● ● ● ●

కౌసల్యా సుప్రజా రామా
పూర్వాసంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూలా
కర్తవ్యం దైవ మాహ్నికం."

సుప్రభాతం వినవస్తుంది. రామాచారి గుడిలో ఆంజనేయస్వామికి హారతి ఇస్తున్నాడు, తారక మంత్రం పఠిస్తున్నాడు.

రాత్రి నిద్రలేక కళ్ళు మండుతున్నాయి. కాని రామాచారిలో భక్తులకు ఒక నిర్మల శోభ కనిపిస్తుంది. ఈ నాడు ఆయనలో ఒక అలౌకిక తేజస్సు ప్రస్ఫుటమవుతుంది. స్వామికి, ఆయనకు ఏ మాత్రం తేడా కన్పించడం లేదు.